ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎస్పీ రాములునాయక్, డీఈఓ భిక్షపతి

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

● మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్పీ రాములు నాయక్

రామగిరి, సెప్టెంబర్ 14: రేపటి సమాజ నిర్మాతలను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్పీ రాములునాయక్ అన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని చినవెంట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్లో నల్లగొండ డివిజన్ పరిధిలోని 160 మంది ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం విద్యా భివృద్ధిలో ప్రైవేటు పాఠశాలలు కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు. డీఈఓ భిక్షపతి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పని చేసే ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి అవార్డులు అందించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా బోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముక్కంల రామ్మోహన్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు పోలోజు నాగేందర్, రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు కొలనుపాక రవికుమార్, అల్గుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి, ఫయాజ్, గణేశ్, డివిజన్‌లో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అటవీ భూముల సర్వే త్వరలో పూర్తి

● ఇరిగేషన్ సీఈ అజయ్‌కుమార్

అటవీ భూములను సర్వే చేస్తున్న అధికారులు

చందంపేట, సెప్టెంబర్ 14 : చందంపేట మండలంలో నిర్వహిస్తున్న అటవీ భూముల సర్వే త్వరలో పూర్తి చేస్తామని ఇరిగేషన్ సీఈ అజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాంతాన్ని శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. సర్వే పనులు వేగవంతంగా సాగుతున్నాయని, త్వరలోనే పూర్తి చేసి పూర్తిచేసి ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట డీఈ చక్రపాణి, జేఈ మహేందర్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పెన్షనర్ల పెండింగ్ డీఏను విడుదల చేయాలి

● రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ యూనిట్ అధ్యక్షుడు గజవెల్లి సత్యం

పెన్షనర్స్‌ను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

రామగిరి, సెప్టెంబర్ 14: పెన్షనర్స్‌కు పెండింగ్‌లో ఉన్న డీఏను విడుదల చేయాలని, పీఆర్‌సీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు గజవెల్లి సత్యం, యాదా వాసుదేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండలోని పెన్షనర్ భవనంలో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈహెచ్ఎస్ అమలు, కమ్యూటేషన్ పీరియడ్ అందించాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించి పెన్షనర్స్‌ను అదుకోవాలన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకొన్న 40 మంది రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జెల్లా పుల్లయ్య, సుధాకర్‌రెడ్డి, శేషారెడ్డి, కేశవాచారి, ఆంజనేయులు, చొల్లేటి ప్రభాకర్ పాల్గొన్నారు.

పిల్లల్లో పోషకాహార లోపాన్ని గుర్తించాలి

● నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల

కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీఓ తూముల నిర్మల

నీలగిరి, సెపెంబర్ 14 : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని ఎప్పటికప్పుడు గుర్తించి, తల్లిదండ్రులకు తగిన సూచనలు, సలహాలు అందించాలని ఐసీడీఎస్ నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జామామసీదు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిన్నారులు వయస్సుకు తగిన బరువులు, ఎత్తు ఉన్నారా అనే విషయాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ వినోదకుమారి, లైన్‌వాడ అర్బన్ హెల్త్ సెంటర్ సీఓ కిరణ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు ఫర్జానాబేగం, సరోజా, భవాణి, దివ్య ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ కార్డ్స్ పోయినవి
నక్క మహేష్, S/o. శ్రీనివాస్, R/o. కలాల్‌వాడ, మిర్యాలగూడ, నాకు సంబంధించిన ఒరిజినల్ ఇండియన్ నావి లిక్వర్ కార్డ్ మరియు పాన్ కార్డు నెం. IEIM4612G గల కార్డు హైద్రాబాద్ నుండి మిర్యాలగూడకు బస్సులో ప్రయాణిస్తుండగా మిర్యాలగూడ బస్టాండ్‌లో పోయినది. దొరికినవారు సంప్రదింగలరు.
సంప్ర॥6304591220, 6303454006

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

HOUSE FOR SALE
★4BHK Duplex Villa 2200 Sft. in 300 Yds. in Doctors Cly., Behind White House, S/F, Just 10 Min. Walk to Metro, Malls. Rs. 3.50 Cr. 7671062499.
NT-326244

PLOT FOR SALE
★అబ్దుల్లాపూర్‌మెట్, లస్కర్‌గూడ, ఫిలింసిటీకి ప్రక్కన 100, 200 గజాల ప్లాట్ అమ్మబడును (నో బ్రోకర్స్). ఆసక్తిగలవారు సం॥ 9390189907.
NT-332596

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777638

ప్రైవేటు ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి

● డీఎంహెచ్ఓ శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

నీలగిరి, సెప్టెంబర్ 14: జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆస్పత్రులు, అనుబంధ సెంటర్లు క్లీనికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో పీసీపీఎన్‌డీటీ యాక్ట్, ఎంటీపీ యాక్ట్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఆస్పత్రి, దాని అనుబంధ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, క్లీనికల్ సెంటర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ప్రతి ఆస్పత్రి బోర్డుపై డాక్టర్ల పేర్లు, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల వివరాలు, ఫీజుల వివరాలు ఉండేలా చూడాలన్నారు. గైనకాలజిస్టులు సీజేరియన్లు తగ్గించి సాధారణ ప్రసవాలు పెంచాలని సూచించారు. సీజేరియన్ చేసే ఆస్పత్రిపై ఆడిట్ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి డయాగ్నోస్టిక్ సెంటర్ తప్పని సరిగా ఎండీ పథాలజిస్ట్, ఎండీ మైక్రో బయాలజీ డాక్టర్ల ద్వారా ల్యాబ్ రిపోర్టులు సర్టిఫై చేయాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సదస్సులో ప్రోగ్రామ్ అధికారులు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, డెమోలు పాల్గొన్నారు.

రేపటి పోలీస్ గ్రీవెన్స్‌డే రద్దు

నీలగిరి, సెప్టెంబర్ 14: ఈ నెల 16న జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించాల్సిన గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఎస్పీ శరత్‌చంద్ర పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం గణేశ్ నిమజ్జనం ఉన్నందున గ్రీవెన్స్‌ను రద్దు చేశామని, ప్రజలు గమనించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అడవిదేవులపల్లి, సెప్టెంబర్ 14: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ నుంచి సత్రశాల ఫీడర్ కోసం ఎక్స్‌టెన్షన్ వర్క్ నిర్వహిస్తున్నందున ఆదివారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ఎల్.శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడవిదేవులపల్లి, ఉల్సాయిపాలెం, ముదిమాణిక్యం, గోన్యాతండా, చాంప్లాతండా, వస్రంతండా, జీలకర్రకుంటతండా, హాముతండా, తాటిచెట్టుతండా, వీర్లపాలెం గ్రామాలకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ

చండూరు, సెప్టెంబర్14 : మండలంలోని పుల్లెంల గ్రామ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 180 మంది విద్యార్థులకు శనివారం మర్రి వినీషారెడ్డి దంపతులు రూ.75వేల విలువైన బూట్లను శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రగౌని సరస్వతి, హైమవతి, మాజీ సర్పంచ్ మనోహర్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

నిడమనూరు, సెప్టెంబర్ 14 : రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందున్న వ్యక్తి శనివారం మృతి చెందినట్లు నిడమనూరు ఏఎస్ఐ రమేశ్ తెలిపారు. నిడమనూరు గ్రామానికి చెందిన దండగల భీమయ్య(55) ఈ నెల 9న నవ్య బుక్‌స్టాల్ వద్ద 167 జాతీయ రహదారి దాటుతుండగా మిర్యాలగూడ నుంచి హాలియా వైపు వెళ్తున్న డీసీఎం ఢీకొట్టింది. దాంతో భీమయ్య తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఐదు రోజులుగా చికిత్స పొందుతున్న భీమయ్య పరిస్థితి విషమించి శనివారం మృతి చెందాడు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రమేశ్ తెలిపారు.

ఊట్కూరులో శివాలయ నిర్మాణానికి తీర్మానం

శాలిగౌరారం, సెప్టెంబర్ 14 : మండలంలోని ఊట్కూర్ గ్రామ శివాంజనేయ ఆలయ పునఃనిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు తీర్మానించారు. శనివారం దేవాలయ పునఃనిర్మాణ కమిటీ అధ్యక్షుడు రంగముత్యంరాజు అధ్యక్షతన గ్రామంలో మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, కుల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు భూపతి యాదయ్య, అన్నెబోయిన సుధాకర్, అశోక్, లింగయ్య, గ్రామ పెద్దలు రామచంద్రు, భీష్మారెడ్డి, కుర్ర లింగయ్య పాల్గొన్నారు.

రౌడీషీటర్ మోసిన్‌ఖాన్ మృతి

నీలగిరి, సెప్టెంబర్ 14 : నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడకు చెందిన రౌడీషీటర్ మోసిన్‌ఖాన్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. గతంలో జిల్లా కేంద్రానికి చెందిన వ్యక్తిని హత్య చేసి అతడి తలను ప్రకాశం బజార్‌లోని ఎక్బాల్ మినార్ వద్ద ఉంచి సంచలనం సృష్టించారు. ఈ కేసులో మోసిన్ ఖాన్ ప్రధాన నిందితుడు. కర్నాటక రాష్ట్రం గుల్బర్గాలోని ఓ లాడ్జిలో ఉండగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు అక్కడి పోలీసులు ధ్రువీకరించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని శనివారం జిల్లా కేంద్రానికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించినట్లు సమాచారం.

ఆర్థిక సాయం

మాల్, సెప్టెంబర్ 14: చింతపల్లి మండలంలోని వర్కాల గ్రామానికి చెందిన పేర్ల ప్రభాకర్ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అతడి స్నేహితులు (2007-08 సంవత్సర పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు) శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.52వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ప్రభాకర్ పిల్లల చదువు బాధ్యతను తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకు క్లియోస్పోర్ట్స్ క్రీడాకారులు

క్రీడాకారులను అభినందిస్తున్న క్లబ్ సభ్యులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 14: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నెల 4న నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్-19 క్రికెట్ టీం సెలక్షన్స్‌లో క్లియోస్పోర్ట్స్ క్రీడాకారులు కె.శివకుమార్, సీహెచ్.శ్రవణ్, ఎం.శ్రీకర్, ఎం.రామ్‌చరణ్‌తేజ, ఎన్.యశ్వంత్ ఎంపికైనట్లు సంస్థ అధినేత ఎం.రామకృష్ణ తెలిపారు. శనివారం సంస్థ కార్యాలయంలో క్రీడాకారులను అభినందించి మాట్లాడారు. సోమవారం జరిగే ప్రాక్టీస్ మ్యాచ్‌కు తమ క్రీడాకారులు కూడా హాజరవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో క్రికెట్ కోచ్‌లు వెంకన్న, రాజు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తున్న పోలీసులు, విద్యార్థులు

చిట్యాల, సెప్టెంబర్ 14 : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు శనివారం వినాయక శోభాయాత్ర కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దేవుళ్ల వేషధారణలతో ర్యాలీగా వెళ్తూ మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించడానికి కరపత్రాలు, ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ, పాఠశాల డైరెక్టర్ కె. శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీ దొంగల అరెస్టు

● రూ.22,92,000 విలువ చేసే 19 ట్రాలీలు, స్వరాజ్ ట్రాక్టర్ స్వాధీనం

● వివరాలు వెల్లడించిన ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 14 : ట్రాక్టర్ ట్రాలీల దొంగతనం కేసులో నలుగురు నిందితులను పట్టుకొని రూ. 22,92,000 విలువ చేసే 19 ట్రాలీలు, ఒక బైక్, ఒక స్వరాజ్ ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 13న మద్దిరాల క్రాస్‌రోడ్డు వద్ద ఎస్ఐ సిబ్బందితో కలసి వాహనాల తనిఖీలు చేస్తుండగా నల్లగొండ జిల్లా హాలియా మండలం మారేపల్లి గ్రామానికి చెందిన సంపంగి మహేశ్, నకిరేకల్‌కు చెందిన సంపంగి సత్యం, నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్ల గౌరారానికి చెందిన ఓర్సు వెంకన్న, నల్లగొండ జిల్లా అనుముల మండలం మారేపల్లి గ్రామానికి చెందిన ఆల కుంట్ల మహేశ్ కుంటపల్లి నుంచి బైక్‌పై ఇద్దరు, స్వరాజ్ ట్రాక్టర్‌పై ఇద్దరు వస్తుండగా పోలీసులు ఆపి విచారించారు. వీరు నలుగురు 2023 అక్టోబర్‌లో పోలుమల్ల గ్రామం నుంచి చిల్పకుంట్ల గ్రామానికి వెళ్లే మార్గంలోని పొలాల్లోని షెడ్లలో ఉంచిన 2 ట్రాక్టర్ ట్రాలీలను దొంగతనం చేసినట్లు అంగీకరించారు. లోతుగా విచారణ చేయగా మునగాల, పెన్‌పహాడ్, మిర్యాలగూడెం రూరల్, నాగారం, మద్దిరాల, గుర్రంపోడు, నూతనకల్, మోతె, గరిడేపల్లి, శాలిగౌరారం, సూర్యాపేట రూరల్, కేతేపల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మొత్తం 18 ట్రాక్టర్ ట్రాలీ చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిసింది. సూర్యాపేట జిల్లాలో 11 దొంగతనాలు, నల్లగొండ జిల్లాలో 7 దొంగతనాలకు పాల్పడినట్లు వివరించారు. నిందితులు గ్రామాల్లో రెక్కీ నిర్వహించి పొలాల వద్ద, రోడ్ల పక్కన రైతులు ఆపిన ట్రాక్టర్ నుంచి ట్రాలీలను దొంగిలించి తక్కువ ధరకు ఇతర ప్రదేశాల్లో రైతులకు అమ్ముతుంటారని గుర్తించినట్లు తెలిపారు. కేసును ఛేధించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, తుంగతుర్తి సీఐ శ్రీను, సీసీఎస్ ఎస్ఐ శ్రీకాంత్, మద్దిరాల ఎస్ఐ వీరన్న, పర్యవేక్షణ చేసిన డీఎస్పీ రవి, సీసీఎస్ సిబ్బంది వెంకన్న, శ్రీనివాస్, గురుస్వామి, మల్లేశ్, ఆనంద్, శివ, సతీశ్, ప్రభాకర్‌ను అభినందించి రివార్డు అందించారు. ఈ సమావేశంలో ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి సిబ్బంది ఉన్నారు.

కోదాడ పెద్ద చెరువు ఎస్పీ పరిశీలన

కోదాడ రూరల్ : పట్టణ పెద్ద చెరువును ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఆయన వెంట డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి, ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి ఉన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 14 : మండలంలోని గోపలాయపల్లి గ్రామ శివారులో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల వద్ద పూజలు

నకిరేకల్ : పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ మురారిశెట్టి ఉమారాణీకృష్ణమూర్తి, కౌన్సిలర్లు చౌగోని శ్రీనివాస్, యాసారపు వెంకన్న, మట్టిపల్లి వీరు, రాచకొండ సునీల్, పోతుల రవీందర్, చౌగోని సైదులు, నాయకులు లింగాల వెంకటేశ్వర్లు, రాజు, ఉగ్గిడి శ్రీను పాల్గొన్నారు.

సెయింట్ ఆల్ఫోన్‌సెస్‌లో కల్చరల్ ఫెస్ట్

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

రామగిరి, సెప్టెంబర్ 14: జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్‌సెస్ హైస్కూల్ డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా శనివారం పాఠశాలలో ఇంటర్ స్కూల్ లెవెల్ లిట్రసీ, ఫైన్‌ఆర్ట్స్, కల్చరల్ ఫెస్ట్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉదయం మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ప్రారంభించగా సాయంత్రం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, సినీ నటుడు మధునందన్ ముఖ్య అతిథిలుగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందించారు. ఫైన్‌ఆర్ట్స్‌లో విద్యార్థులు వేసిన బొమ్మలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ ఉదయ్‌కుమార్, పూర్వ విద్యార్థులు డాక్టర్ ఇమ్మాన్యుయేల్, ఏచూరి భాస్కర్, నరేంద్రబాబు, రఘువీర్, సీతారాంరెడ్డి, పట్టణంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీ అయిన మోడల్ స్కూల్ అధ్యాపకులకు సన్మానం

అధ్యాపకులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గుర్రంపోడ్, సెప్టెంబర్ 14: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ అధ్యాపకులు బదిలీపై వెళ్తుండగా శనివారం వారి ని పాఠశాలలో మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ మోపూరి యాదగిరిరెడ్డి, ప్రిన్సిపాల్ అపర్ణ, అధ్యాపకులు సీతారామరాజు, శ్రీనివాస్, కరుణాకర్, ఏడుకొండలు, శ్రీనివాస్‌గౌడ్, లింగస్వామి, మాధవి, సత్యనారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

స్టడీ మెటీరియల్ అందిస్తున్న దాత నర్సింహారెడ్డి

హాలియా, సెప్టెంబర్ 14 : హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్షకు సిద్ధమవుతున్న 8వ తరగతికి చెందిన 10 మంది విద్యార్థులకు పల్‌రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ నర్సింహారెడ్డి శనివారం స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

ఎంఈఓ బాలాజీనాయక్

లైబ్రరీకి పుస్తకాలు అందిస్తున్న దాతలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 14: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మోడల్‌గా ఎంపికైన పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి దాతలు మందుకు రావడం అభినందనీయమని ఎంఈఓ బాలాజీనాయక్ అన్నారు. శనివారం 'విజ్ఞాన ప్రచురణలు- నెల్లూరు' స్వచ్ఛంద సంస్థ రూ.38వేల విలువైన 365 లైబ్రరీ పుస్తకాలను పాఠశాలకు అందించింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోజుకు ఒక పీరియడ్ లైబ్రరీకి వెళ్లి పుస్తక పఠనం చేసే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అన్ని వసతులు సమకూర్చి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ విజయకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు, అన్నదానాలు

రామగిరి, సెప్టెంబర్ 14: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నల్లగొండ పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ మండపాల వద్ద శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్‌తోపాటు సభ్యులు పలు మండలపాలను సందర్శించి పూజలు చేశారు.

విద్యానగర్ కాలనీ పార్క్‌లో..

నల్లగొండ పట్టణంలోని విద్యానగర్‌కాలనీ పార్క్‌లో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి వద్ద శనివారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, డీఎస్పీ కొలను శివరాంరెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టూటౌన్ సీఐ డానియల్, పార్క్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బుట్టెడి వీరారెడ్డి, పంతులు శ్రీనివాస్, కాలనీ ప్రముఖులు చకిలం వేణుగోపాల్‌రావు, మర్రి మహేందర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్, భూపాల్‌రెడ్డి, సోమగాని ఆదిత్య, నర్సింహ, పద్మ, సంధ్యారాణి, రేణుక, ఇందిర, అలివేలు, వీణారెడ్డి పాల్గొన్నారు.



విద్యానగర్‌లో అన్నదానం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, నాయకులు